
నిన్నటిదాకా శిలనైనా...
రేపటి మీ భవితకు నేటి మీ భావనే పునాది
కాబోయే విజేత కోసం..

ఒక చిన్న విత్తనం... భూమిలో నాటితే... అది మొలకెత్తి మొక్కై అనంత సృష్టికి కారణమవుతుంది. అయితే ఆ మొక్క సరైన రీతిలో ఎదిగినపుడే ఇది సాధ్యమవుతుంది. అలాగే ప్రతి వ్యక్తి ఒక చక్కని మార్గంలో క్రమశిక్షణతో ఎదిగినపుడే అతని శక్తియుక్తులు, సామర్థ్యం అతనికి, సమాజానికి కూడా ఉపయోగపడతాయి.

మనిషి బాహ్య సౌందర్యాన్ని రాత్రికి రాత్రే మార్చేయవచ్చు. కాని అది తాత్కాలికమే... అంతః సౌందర్యమే శాశ్వతం. అదే వ్యక్తిని శక్తిగా మలచేది. ఇదే సమగ్ర వ్యక్తిత్వ వికాసం. శారీరకంగా, మానసికంగా, విజ్ఞానపరంగా, ఆధ్యాత్మికపరంగా మనిషి ఎదగడమే అసలైన వికాసం. దీనికి మూలం అంతరంగం.

## శిల్పి మీరే... శిల్పం మీరే!

మనలో చాలామంది తమ వైఫల్యాలకు, దుస్థితికి తల్లిదండ్రులనో, ఆర్థికస్థితులనో లేక ఇతరులనో కారణాలుగా చూపుతూ కాలం గడిపేస్తుంటాం. డిగ్రీ, పి.జి.ల కోసం దాదాపు రెండు దశాబ్దాలపాటు నిరంతరం చదివే మనం మన అంతరంగాన్ని చదవడానికి ఒక్కరోజైనా కేటాయించామా? కనీసం ఒక్కగంటైనా కేటాయించామా? ఒకే చదువు చదివిన వ్యక్తులలో ఒకరు గొప్పవ్యక్తిగా ఎదగడం... మరొకరు సామాన్యుడిగా మిగిలిపోవడానికి కారణం ఇదే. ఎవరైతే తమ అంతరంగాన్ని, స్వాభావికమైన శక్తియుక్తుల్ని గమనిస్తారో వారు సవాళ్ళు, సమస్యలను అధిగమించి విజేతలుగా నిలుస్తారు.

## ఇప్పుడు మనం మూడు ప్రశ్నలు వేసుకుందాం...

1. గొప్పవ్యక్తి ఎవరు? 2. మీకు అత్యంత సహాయపడే వ్యక్తి ఎవరు? 3. మీకు బాగా హానిచేసే వ్యక్తి ఎవరు? మొదటి ప్రశ్నకు సాధారణంగా ఎవరో మహనీయుల పేర్లో, మేధావుల పేర్లో చెబుతాం. రెండవ ప్రశ్నకు తల్లిదండ్రులు, మిత్రులు లేదా టీచర్ల పేర్లు చెబుతాం. అలాగే మూడవ ప్రశ్నకు శత్రువు పేర్లు చెబుతాం. మామూలుగా ఆలోచిస్తే ఆ సమాధానాలు కరెక్టే అనిపించవచ్చు. అయితే ఈ మూడు ప్రశ్నలకు ఖచ్చితమైన సమాధానం ఒకటుంది. అది 'మీరే'. అవును మీరే.

మొదటి ప్రశ్నకు వద్దాం. గొప్ప వ్యక్తి... మీరే. ఆలోచించండి. మహాత్మాగాంధి గొప్పవ్యక్తి అని మనం గుర్తించింది ఆయన ప్రవర్తన, పనితీరు వల్లేకదా. అంటే ఆల్‌రెడీ ఆయనలో గొప్ప వ్యక్తిత్వం ఉంది. తన కృషి ద్వారా అది మనందరికీ తెలిసేలా చేశారు. మీరూ అంతే. మీరు గొప్పవ్యక్తి. అది నలుగురు గుర్తించాలంటే మీ శక్తియుక్తుల్ని వెలికితీసి ప్రపంచానికి చాటితే చాలు. ఇపుడు చెప్పండి మీరు గొప్ప వ్యక్తేకదా.

రెండవ ప్రశ్నకు వద్దాం. మీకు ఎక్కువ సహాయపడే వ్యక్తి.. మీరే. ఎందుకంటే ప్రతి క్షణం మీతో మీరు మాత్రమే ఉంటారు. మిగతా బంధాలు, వస్తువులు తాత్కాలికమే. మీ అంతరంగం ప్రోత్సహిస్తుంటే అదే గొప్ప సహాయం. మిమ్మల్ని మీరు ప్రేమించడం, గౌరవించుకోవడం, అభినందించుకోవడం ద్వారా సంచలన విజయాలు సాధించగలుగుతారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన రూబెన్‌మార్క్ తన శక్తియుక్తుల్ని గుర్తించి నిరంతరం తనను తాను మోటివేట్ చేసుకుంటూ నేడు ప్రపంచంలోనే అత్యధిక వేతనం తీసుకునే వ్యక్తిగా ఎదిగారు. ఆయనకు

కోల్గేట్ పామోలివ్ సంస్థ ఇస్తున్న వేతనం ఎంతో తెలుసా...!? రోజుకు రెండు కోట్ల రూపాయలపై మాటే! స్వయంకృషితో ఎదిగిన వారంతా ఈ కోవలోకే వస్తారు. అంటే మీ శక్తిని గుర్తించి అనుక్షణం మిమ్మల్ని మీరు ఉత్తేజపరచుకుంటే మీకు తిరుగులేదు. ఇప్పుడు మీ సిసలైన నేస్తం మీరేనని అంగీకరిస్తారా?

చివరగా మూడవ ప్రశ్నకు వద్దాం. మీకు ఎక్కువ హాని చేసేది మీ అంతరంగం. అంటే మీ ఆలోచనా ధోరణి. ఎప్పుడో చిన్న ఓటమి, అవమానం ఎదురైనంతమాత్రాన నిత్యం దానినే తలచుకుంటూ చేజేతులా అపజయాన్ని ఆహ్వానిస్తుంటాం. ఇది గమనించండి- చిన్నప్పుడు పిల్లలు లెక్కలు చేసుకుంటూ ఉంటారు. ఆ వయస్సులో వాళ్ళకు 2+2=4 అని చెప్పడానికి చాలా సమయం పడుతుంది. ఆ సమయంలో ఎవరో ఒక 'మేధావి' చూసి 'ఈ లెక్కకే ఇంత కష్టపడుతున్నావు, నీకు జీవితంలో లెక్కలు రావడం కష్టం' అని కామెంట్ చేస్తారు. ఆ క్షణం నుంచి ఆ పిల్లాడి మనసు 'నాకు లెక్కలు రావు' అని పదేపదే అనుకుంటుంది. ఫలితం అతనికి లెక్కలంటే భయం, విముఖత ఏర్పడు తుంది. అలాగే కొంతమంది బిజినెస్ ప్రారంభంలో దెబ్బతింటే ఇక తాము బిజినెస్ చేయడానికి పనికిరామేమోననే భావనతో కృంగిపోతూ విజయావకాశాలను కూడా పోగొట్టుకుంటారు. ఈ ప్రపంచంలో నేటి విజేతలంతా ఒకప్పుడు పరాజయంతో మొదలుపెట్టిన వారే. ఓటమి పట్టుదల పెంచాలే కాని నిరాశ కలిగించకూడదు. సో... ఇప్పుడు అంగీకరిస్తారా మీకు మీరే ప్రధాన శత్రువని.

## అంతరంగంలోకి తొంగిచూడండి

'Try to Spend Most of your Time to improve yourself. Then you don't find to Criticise others' అని ఆంగ్ల సూక్తి ఉంది. ఒక చీకటిగది నుంచి చీకటిని పారద్రోలాలంటే ఏంచేయాలి. రాత్రంతా బకెట్‌తో ఎత్తిపోస్తే చీకటి పోతుందా? కాని మనం ఇలా చేయడానికే ప్రయత్నిస్తాం. అంటే మనలో ఏవైన లోపాలుంటే వాటిని ఎలా పోగొట్టుకోవాలనే ఆలోచనతోనే విలువైన సమయం వృథా చేస్తాం. చీకటి పోవాలంటే లైటు వేస్తే చాలు. చిరుదీపం చీకట్లను పటాపంచలం చేస్తుంది. అలాగని చీకటి ఎక్కడికీ పోదు. వెలుగుతోనే వుంటుంది. అయినా నష్టంలేదు. అలాగే మనలోని ఉన్నత గుణాలు శక్తిసామర్థ్యాలను మెరుగుపరచుకుంటే లోపాలు చీకటిలాగే పటాపంచలు అయిపోతాయి. మన వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకునేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తే నెగిటివ్ భావనలకు ఇక సమయం ఉండదు. ఒకసారి మీ అంతరంగంలోకి తొంగి చూడండి. మీ ఆలోచనలను చదవండి. హానికరమైన వాటిని అదుపుచేయండి. మీ సామర్థ్యాలను గుర్తించండి. అప్పుడు విజయానికి పయనం ప్రారంభిస్తారు. మన అంతరంగం మనల్ని నిరుత్సాహపరుస్తున్నంతకాలం మనం ముందడుగు వేయలేం. మనం ఓటమి భయంతో చాలా పనులు చేయడానికి జంకుతుంటాం. కానీ ధైర్యంగా పనులు ప్రారంభిస్తే 90 శాతం విజయాలే వుంటాయి. గెలుపు ఓటములు ప్రధానం కాదు. ముందుకు సాగడమే ముఖ్యం.

## సక్సెస్ + ఫెయిల్యూర్ = లైఫ్

గెలుపు, ఓటమి అనేవి రెండూ ఉంటేనే జీవితమైనా ప్రపంచమైనా ముందుకు వెళుతుంది. ఈ రెండూ విలువైనవే. గెలిస్తే అవకాశాలు పెరుగుతాయి. సంపద, పేరు ప్రతిష్ఠలు వస్తాయి. ఓడితే విలువైన అనుభవం వస్తుంది. పట్టుదల పెరుగుతుంది. ఒక్కటే ఆలోచించండి. గెలిస్తే మంచిది. ఓడితే మరీ మంచిది. ఎందుకంటే అంతకంటే గొప్ప అవకాశం మనకోసం ఎదురుచూస్తున్నదని భావించండి.

## ‘అరవై నాలుగేళ్ళ’ ఆదర్శం

*కల్నల్ శాండర్స్ రిటైరైన ఒక అమెరికన్. అతను జీవన భృతికోసం ఒక చిన్న హోటల్ ప్రారంభించాడు. కానీ రోడ్డు విస్తరణలో ఆ షాపు తొలగించడంతో వీధిన పడ్డాడు. 64 ఏళ్ళ వయస్సు పైబడింది. చేతిలో డబ్బు లేదు. అన్నీ కష్టాలే అని ఆలోచిస్తూ కూర్చుంటే అతను అతి సాధారణ వ్యక్తిగా మిగిలిపోయేవాడు. కానీ ఆయన తన అంతరంగంలోకి తొంగిచూశాడు. తన తాతలకాలం నుంచి వారసత్వంగా తనకు సంక్రమించిన ఒక చికెన్ వంటకం తయారుచేయడంలో ఆయన సిద్ధహస్తుడు. ఆ వంటకం తయారీ విభిన్నం. రుచి అద్భుతం. ఈ ఆలోచన వచ్చిందే తడవుగా ఆ వంటకం విశేషాలను వివరిస్తూ ఆ వయస్సులో కూడా ఆర్డర్ల కోసం అమెరికాలోని ఎన్నో హోటళ్ళ చుట్టూ కాళ్ళరిగేలా తిరిగాడు. ఒక పాత కారు. ఆహారం, నిద్ర అన్ని కార్యక్రమాలు అందులోనే. అలా వెయ్యికి పైగా హోటళ్ళ చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం. అయినా పట్టు వదలకుండా రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ఎట్టకేలకు ఒక హోటల్ ట్రయిల్ ఆర్డర్ సంపాదించాడు. వెంటనే కెంటకీ ఫ్రైడ్ చికెన్ పేరుతో నోరూరించే ఆ చికెన్ వంటకాన్ని అమ్మడం ప్రారంభించాడు. అనూహ్యమైన స్పందన. ఇక అతని జైత్రయాత్ర మొదలైంది. సొంతంగా ఔట్‌లెట్స్ ప్రారంభించాడు. ఈ రోజు కెంటకీ ఫ్రైడ్ చికెన్ గురించి తెలియని, రుచి చూడని పాశ్చాత్యులు చాలా అరుదు. భారతదేశంతో సహా ఎన్నో దేశాలలో వేలాది బ్రాంచీలు కేవలం కేఎఫ్‌సి అమ్మకాల కోసమే వెలిశాయి. కోట్లాది డాలర్ల సంపదను, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తున్నాయి.*

మీరైనా అంతే. మీలోని విత్తనంలాంటి శక్తిని బయటకు తీస్తే అది మహావృక్షమై సంపద సృష్టిస్తుంది. మిమ్ములను విజేతగా నిలుపుతుంది. అది మన అంతరంగం మహిమ.

## వాల్యూ ఎడిషన్

నేటి ప్రపంచంలో వాల్యూ ఎడిషన్ లేకుండా ఏ ఉత్పత్తి మార్కెట్‌లో సక్సెస్ కావడంలేదు. ఉదాహరణకు టెలిఫోన్ తీసుకోండి. ఒకప్పుడు ఇద్దరు మాట్లాడుకోవడానికే పరిమితం. కానీ నేడు ఎస్.ఎమ్.ఎస్., ఫాక్స్, ఇంటర్నెట్, ఎంటర్‌టైన్‌మెంట్... ఇలా పదుల సంఖ్యలో సేవలందిస్తోంది. అలాగే మనంకూడా విలువ పెంచుకుంటే ఉపాధి అవకాశాలు కోకొల్లలు. పర్సనాలిటి డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్ ఇలా మన విలువ పెంచుకుంటూపోతే అత్యద్భుత అవకాశాలకు కొదవలేదు. మూస ధోరణిలో ఏదీ చేయవద్దు. ఏది చేసినా చాలెంజింగ్‌గా చేయండి. అద్భుతాలు సృష్టించండి. మీ ప్రతిభకు మెరుగుపెట్టండి. ఆ రోజు ప్రపంచం మీవైపే చూస్తుంది.

## మీ ఆలోచనలే ‘మీరు’

We are what we think. All that we arises with our thoughts. With our thought, we make the world.

నేటి మన ఆలోచనలే రేపటి మన భవితకు ఆధారం. మన ఆలోచనలే మనల్ని అత్యంత శక్తివంతులుగా మార్చగలవు. ఆ ఆలోచనలే తిరోగామిగా వుంటే మనల్ని నిర్వీర్యం చేయనూగలవు. మేనేజ్‌మెంట్ గురు అరిందమ్ చౌదరి ఇలా అంటారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1820**

* * *